# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం - 22 - నవంబర్ - 2024 : పేజీలు 8


## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తికి రాక




- గవర్నర్ కార్యక్రమాలను విజయంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**పుట్టపర్తి ,నవంబర్ 21మనంన్యూస్ :** ఈనెల22, 23న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తికి రానున్న నేపథ్యంలో జిల్లాయంత్రాంగం తరపున పకడ్బందీగా ఏర్పాట్లు చర్యలు చేపట్టాలని

మిగతా 2లో

## త్వరలో నూతన టెక్స్‌టైల్స్ పాలసీ

- టెక్స్ టైల్ పార్కులు ఏర్పాటు
- అసెంబ్లీలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడి



**అనంతపురం నవంబర్ 21 మనం బ్యూరో :** రాష్ట్రంలోని ఎమ్మిగనూరు, రాయదుర్గం, మైల వరం, పామిడి ప్రాంతాలలో టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర చేనేత జవులి శాఖల మంత్రి, పెను కొండ ఎమ్మెల్యే సవితమ్మ వెల్లడించారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో చేనేతరంగం పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానాలిస్తూ రాష్ట్రంలో నూతన టెక్స్‌టైల్స్ పాలసీని అమలు చేయనున్నట్లు తెలిపారు.అంతేకాక మూడు ప్రాంతాలలో టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. చీరాలలో హ్యాండ్లూమ్ పార్క్‌తో పాటు టెక్స్ టైల్స్ పార్కును ఏర్పాటు చేస్తామన్నారు.చేనేత కార్మికులకు

మిగతా 2లో

## రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో సమస్యలు పరిష్కరించండి



- ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత,పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి
- అసెంబ్లీలో ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసిన సునీత, శ్రీరామ్
- ఇరిగేషన్, విద్యుత్, దేవాదాయశాఖల వారిగా విజ్ఞప్తులు
- సానుకూలంగా స్పందించిన మంత్రులు, పలు విజ్ఞప్తులపై హామీలు



*రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లోని సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి గారితో పాటు పలువురు మంత్రులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీ అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు జలవనరులు, దేవాదాయ, విద్యుత్, పర్యాటక, గనుల శాఖల మంత్రులను కలిశారు. ముఖ్యమంత్రికి జాకీ పరిశ్రమ ఏర్పాటు, నడిమివంక రక్షణ గోడనిర్మాణం, పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని గ్రామీణ రహదారుల నిర్మాణంపై విజ్ఞప్తి చేసిన అనంతరం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని నడిమివంక రక్షణ గోడ నిర్మాణానికి, నియోజకవర్గంలో ప్రాజెక్ట్ ల పనుల గురించి వివరించారు. పేరూరు ప్రాజెక్టు కు నీరందించే పనులు అలాగే గేట్ల మరమ్మతులు వంటి వాటిపై విజ్ఞప్తి చేశారు. పీఏబిఆర్ కుడి కాలువ ద్వారా 53 చెరువులకు నీరందించాలన్నారు. అలాగే హెచ్చెల్సీ ద్వారా పులివెందుల బ్రాంచి కెనాల్ కు నీరు విడుదల చేయాలని... ఈ కాల్వ నుంచి తాడిమర్రి మండలంలోని చివరి చెరువు వరకు నీరు అందేలా చూడాలన్నారు. ముదిగుబ్బ మండలంలో జిల్లేడుబండ ప్రాజెక్టు పనులు నిలిపివేశారని శ్రీరామ్ అన్నారు.*

**అనంతపురం నవంబర్ 21 మనంన్యూస్ :** ఈ ప్రాజెక్టు పరిధిలో రైతులకు పూర్తి స్థాయిలో పరి హారం ఇచ్చి.. రైతులకు ఉపయోగ కరంగా ప్రాజెక్టును నిర్మించాలన్నారు. మరోవైపు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని కలసి ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాలలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్స్, ట్రాన్స్ఫార్మర్లు , పరికరాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా.. ఆయన వెంటనే సీఎండీకి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని కలసి పలు గ్రామాలు ఎస్సీ, ఎస్టీ కాలనీలలో దేవాల యాలు నిర్మానానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తిరుమల దేవర స్వామి ఆలయంలో దుర్గాదేవి ఆలయానికి మెట్ల ఏర్పాటు, రూ. 50 లక్షలతో స్నాక్ బార్ మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. మరోవైపు పర్యాటకశాఖ మంత్రికందుల దుర్గేష్ ని కలిసి రాప్తాడు ధర్మవరం నియోజవర్గాల్లో పర్యాటక రంగ అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి ఆలయంలో పర్యాటక సౌకర్యాల అభివృద్ధి, ఎన్ హెచ్ 44 అనంతపురం సమీపంలోని మారూరు టోల్ గేట్ వద్ద రూ. 25 లక్షలతో స్నాక్ బార్ నిర్మాణం, ఆత్మకూరు జాతీయ రహదారి సమీపంలో టూరిజం వే సైడ్ సౌకర్యాలు, నసనకోట ముత్యాలమ్మ గుడి దగ్గర పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా, టూరిజం రెస్టారెంట్, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. చెన్నేకొత్తపల్లి మం డలం కోన శివాలయం వద్ద పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా, టూరిజం రెస్టారెంట్, మరుగుదొడ్లు నిర్మాణం కూడా చేయాలన్నారు. పేరూరు డ్యామ్ వద్ద బోటింగ్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేయగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. మరోవైపు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రని కలిసి రామగిరి బంగారు గనులను మళ్లీ తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీని వలన ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు సమస్యలన్నింటిపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకుని పనులు చేపడుతామని పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ కు హామీ ఇచ్చారు.

## విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలి




విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలని, వారిలో శాస్త్రీయ విధానంలో ఆలోచన శక్తిని, నూతన ఆవిష్కరణలు చేసే సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని శారద నగర్ లో ఉన్న జిల్లా సైన్స్ మ్యూజియంలో సమగ్ర శిక్ష, విద్యాశాఖ ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- శాస్త్రీయ విధానంలో ఆలోచన శక్తిని, నూతన ఆవిష్కరణలు చేసే సామర్థ్యాలను వారిలో పెంపొందించాలి
- నూతన ఆవిష్కరణల్లో జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్ళాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, నవంబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో 21 ల్యాబ్ లను మంజూరు చేయగా, అందులో 19 ల్యాబ్స్ ప్రస్తుతం పని చేస్తున్నాయన్నారు.వాటిలో 18 ప్రభుత్వ పాఠశాలల్లో, ఒక ప్రైవేట్ పాఠశాలలో ల్యాబ్స్ నడు స్తున్నాయన్నారు. నిబంధనల ప్రకారం

మిగతా 2లో



## నార్పలలో విషాదం

**ఐదు నెలల చిన్నారితో పాటు భార్యా భర్తలు ఆత్మహత్య**



**నార్పల నవంబర్ 21 మనంన్యూస్ :** అప్పుల బాధతో భార్య, భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఉయ్యాలలో ఉన్న వారి ఐదు నెలల బిడ్డ కూడా శవమయ్యాడు..ఈ విషాద సంఘటన గురువారం మం డల కేంద్రమైన నార్పల లో చోటు చేసుకుంది. స్థానిక పాత పోలీస్ స్టేషన్ సమీపంలో సంత బజారులో నివసిస్తున్న రత్నమయ్య కుమారుడు కృష్ణ కిషోర్ (45) అతడి భార్య శిరీష (35), వారి సంతానమైన ఐదు నెలల చిన్నారితో సహా ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు గత ఐదు రోజుల నుండి

మిగతా 2లో

# రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తికి రాక

జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగే కార్యక్రమాలకు గవర్నర్ హాజరవు తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వి రత్న, ముందస్తు గవర్నర్ పర్యటన సందర్భంగా పాల్గొన్న ప్రదేశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణసత్య సాయి ట్రస్ట్ సభ్యులు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు. సాయి శ్రీనివాస అతిథి గృహమునందు పరిశీలించారు, సూచిక బోర్డులు ప్రదర్శించాలని ఆర్డిఓ ను ఆదేశించారు.ముఖ్యంగా ప్రోటోకాల్,పోలీసుబందోబస్తుఏర్పాటు, సాయి శ్రీనివాస్ అతిథి గృహము నందు, కుశ్వంత హాలు ,కాన్వాయ్ నిర్వహణ ట్రాఫిక్ సడలింపు, పారిశుద్ధ్యపు పనులు , బ్యారి గేడ్స్ ఏర్పాటు చర్యలు తదితర వాటిపై సంబంధిత శాఖ అధికారులు దృష్టిని సారించాలన్నారు. గవర్నర్ స్వాగతం పలికే సమయం నుండి వీడ్కోలు వరకు ఎలాంటి లోటు పాట్లులేకుండాఅవసరమైనమేరకుచర్యలుతీసుకొని పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి, ఇంటెలిజెన్స్, పుట్టపర్తి తాహసిల్దార్ అనుపమ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# అధిష్టానం సస్పెండ్ చేసినా....పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారు

- పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడంతోనే మీతో సస్పెండ్ - ఉషశ్రీ నీ విమర్శించే స్థాయి మీది..?

- దమ్ము ధైర్యం ఉంటే గిరిజన తండాలలో ఉషాశ్రీని అడ్డుకోండి... చూద్దాం...! - గోరంట్ల వైసిపి పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకుల సవాల్



గోరంట్ల, నవంబర్ 21,**మనంన్యూస్ :** అది స్థానం సస్పెండ్ చేసిన పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు మీరు పాల్పడడంతోనే మీతో పార్టీ నుండి సస్పెండ్ చేశారని, ఉషశ్రీ ని విమర్శించే స్థాయి మీదని, దమ్ము ధైర్యం ఉంటే గిరిజన తండాల్లో ఉషశ్రీని అడ్డుకోండి చూద్దాం అని ఉషశ్రీ వర్గం వైసిపి నాయకులు పేర్కొన్నారు.గురువారం గోరంట్ల పట్టణం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల వైసీపీ నాయకులు మీడియా సమావేశంలో ఏర్పాటుచేసి సస్పెండ్ అయిన నేతలు వైయస్సార్సీపి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు, అవినీతి అక్రమాలు, భూదందాలతోనే పార్టీ అధిష్టానం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గోరంట్ల మండలం లోని ముగ్గురు వైఎస్ఆర్సిపి నాయకులను సస్పెండ్ చేయడం జరిగిందని, జగన్ నిర్ణయాన్ని ధిక్కరిస్తూ మళ్లీ జై జగన్ అంటారా.... పార్టీ క్రమశిక్షణ సిద్ధాంతం ముఖ్యమని, కేవలం మీ ముగ్గురిని ఎందుకు సస్పెండ్ చేస్తారు...మీ అవినీతి అక్రమాల ఫైల్స్ అధినేత వద్దకు చేరాయని,సస్పెన్షన్కు గురైన ముగ్గురు వ్యక్తులు పాటూరి శంకర్ రెడ్డి, నాగే నాయక్,బుల్లెట్ బాబు లు మీడియా సమావేశం నిర్వహించి అనవసరంగా పార్టీని భ్రష్టు పట్టించే విధంగా విమర్శలు చేయడం బాధాకరమని,ఒకరు చెబితే జగన్మోహన్ రెడ్డి సస్పెండ్ చేస్తారా.... అని మీరు చేసిన అక్రమాలు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలను ఆయన దృష్టికి వెళ్లడంతోనే సస్పెన్షన్ చేశారని, మీరు ఏమి చేశారో....?మీకు తెలియదా....! తెలియకనే పార్టీ అధిష్టానం పంపిన జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ పై అనవసరంగా విమర్శలు చేస్తున్నారని, విమర్శలను స్థాయికి తగ్గట్టు చేయాలని స్థాయిని మరిచి అర్హత లేని వ్యక్తులు కూడా విమర్శించడం హాస్యాస్పదమని, అదేవిధంగా నాగే నాయక్ కూడా ఉషాశ్రీ చరణ్నురాష్ట్రం దాటిస్తాం....జిల్లాదాటిస్తామనే...స్థాయా...మీది...? ఏ పార్టీ నుండి వచ్చారని, దమ్ము ధైర్యం ఉంటే మీ తాండాలోకి వస్తాం.మాజీ మంత్రి ఉషశ్రీ చరన్ ను అడ్డుకోండి చూద్దాం... అంటూ సవాల్ విసిరారు.అదేవిధంగా గంపల రమణారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ పై సిబిసి ఐడి ఎంక్వయిరీ చేయాలని పార్టీలోకి రాకముందు ఎన్ని ఆస్తులు ఉన్నాయి, మాజీ మంత్రిగా ప్రస్తుతం ఎన్ని ఆస్తులు, భవనాలు ఉన్నాయి అన్న దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కాపాడాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపైనే దేశద్రోహంకేసులుపెట్టింది మీరు కాదా... అని అనవసరంగా తనను సస్పెండ్ చేయించలేదంటూ ప్రశ్నించారు.అలాగే పాటూరి శంకర్ రెడ్డితో పాటు తల్లి, సోదరునీ పేరు 20 ఎకరాల భూమితో పాటు ఒక చెరువును కూడా రికార్డులో ఎక్కించుకొని కబ్జా చేశారని ఆరోపించారు,జై జగన్ జోహార్ వైయస్ఆర్ అన్న నినాదం నుంచి మీరు అర్హత కోల్పోయారని తెలిపారు. మండలంలో జిల్లాలో ఎన్ని గిరిజన తండాలు ఉన్నాయో మీకు తెలుసా.....? గిరిజనులకు మీరు ఏమి చేశారు.ప్రస్తుత మీ అక్రమ ఆస్తులు ఎన్ని ఒకసారి గుర్తు చేసుకోవాలని ప్రశ్నించారు, ఈ సమా వేశంలోజడ్పిటిసి పాలే జయ రామ్నాయక్,మండల కన్వీనర్ వీర నారాయణ రెడ్డి,గంపల రమణారెడ్డి,పట్టణ కన్వీనర్ మేదర్ శంకర్,ఉప సర్పంచ్ రాజారెడ్డి,సింగల్ విండో అధ్యక్షులు రఘు రామీ రెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రొద్దీన్, సర్పంచ్అంజి నేయు లు,బాబావలి,అరుణ్ కుమార్,వాసునాయక్,ఎంపీటీసీ ఒబుల రెడ్డి,ఘనే నాయక్,మండల కో ఆప్షన్ అబ్దుల్జబ్బార్,సతనారాయణ,పులేరుసురేష్రెడ్డి,ఉపసర్పంచ్ శ్రీనివాసులు,మిల్టి బాషా,రాఘవేంద్రరెడ్డి,నాగరాజు,జయరెడ్డి,హేమ సుందర్ రెడ్డి,బాబు నాయక్, శంకర్ నాయక్,తో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నార్పలలో విషాదం

కృష్ణ కిషోర్, అతని భార్య శిరీషలు తమఇంటినుండిబయటకు రాలేదు. ఇంటి తలుపులు తీయ ఎలేదు.లోపలి వైపు నుండి గడియ పెట్టుకున్నారు.. వారి ఇంటినుండి దుర్వాసన వస్తుం డడంతోచుట్టుప్రక్కల వారు తలుపు లు కొట్టి ఎంత పిలిచినా ఉలుకు పలుకు లేకపో వడంతో కొందరు అనుమానంతో పక్క మిద్ది పైనుంచి నిచ్చనవేసుకొని వారి మిద్దెపై గల గవాక్షి నుండి చూసారు.కుటుంబ మంతా చని పోయారన్నా నిర్ధారణతో పోలీసులకుసమాచారం అందిం చారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ సాగర్, ఆర్ ఐ జ్యోతి, ఏ ఎస్ ఐ నాగరాజు,విఆర్ఓ శివరాంలు చేరు కొని పెద్దమనుషుల సమక్షంలో తలుపులు బద్దలు కొట్టి లోనికి ప్రవేశించారు. భార్యాభర్తలిద్దరూ ఉరిత్రాడుకు వ్రేలాడుతూ కనిపిం చారు. ఉయ్యాలలో ఉన్న ఐదు నెలల చిన్నారి విగత జీవిగాపడి ఉన్నాడు. శవాలను పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వఅస్పత్రికి తరలించారు. స్థానిక గూగూడు రోడ్డులో మెడికల్ స్టోర్ నిర్వహించే కృష్ణ కిషోర్ గత కొద్ది రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతం అయ్యేవాడని అప్పుల భారం అధికమైందని ఆత్మహత్యకు అదేకారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలి

ఆయా పాఠశాలల అటల్ టింకరింగ్ ల్యాబ్స్ నోడల్ అధికారులకు వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. వారికి ప్రాథమిక శిక్షణ ఇవ్వాలని, శిక్షణ తీసుకున్న వారు వారి పాఠశాలలో మరొకరికి శిక్షణ ఇవ్వాల్సి వుంటుందన్నారు. శిక్షణకు సంబంధించి షెడ్యూల్ సిద్ధం చేయాలని, నోడల్ టీచర్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో ల్యాబ్స్ కార్యకలాపాలను నిత్యం కొనసాగించాలని ఆదేశించారు. ఈ విషయమై రోజువారీగా పర్యవేక్షణ చేయాలని, నిత్యం సమీక్ష నిర్వహించేందుకు ఒక ప్రొఫార్మా తయారు చేయాలని సమగ్ర శిక్ష ఏపీసీని ఆదేశించారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించి వారిలో సైన్స్ దృక్పథాన్ని కలిగించాలన్నారు.వారికి సైన్స్ ల్యాబ్ ని అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా సైన్స్ మ్యూజియంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా ప్రతి ఏడాది ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు., సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ని ఏర్పాటుచేసి అందులో విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. నూతన ఆవిష్కరణల్లో జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయికి వెళ్లేలా చూడాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కు సైన్స్ బోధకులను ఏర్పాటు చేయాలన్నారు. అదనపు నిధుల కోసం ఉన్నతాధికారులకు లేఖ రాయాలన్నారు. జిల్లా సైన్స్ మ్యూజియాన్ని ప్రతిరోజు ఒక పాఠశాల విద్యార్థులు వచ్చి విజిట్ చేసేలా షెడ్యూల్ తయారు చేయాలని సూచించారు. సమావేశంలో డీఈవో ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసి నాగరాజు, సైన్స్ ఆఫీసర్ బాలమురళీకృష్ణ, డిపిఎం నాగరాజు, ఆయా కళాశాలల హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఈఎఫ్ ఐటీ ప్రొఫెసనల్ వింగ్ సౌత్ ఇండియా ఛైర్మన్‌గా హరికృష్ణ



**అనంతపురం, నవంబర్ 21 మనంన్యూస్ :** రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) ఐటీ ప్రొఫెసనల్ వింగ్ సౌత్ ఇండియా చైర్మన్గా హరికృష్ణ సుబ్బరను ఎంపిక చేశారు. ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామచంద్ర ఆదేశాల మేరకు ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాగభూషణం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. హరికృష్ణ ఐటీ ఇండస్ట్రీలో 16 ఏళ్ల నుండి అనుభవం ఉందన్నారు. పేద విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీపై శిక్షణిస్తూ 5 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పిం చారన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయాలు నచ్చి ఆర్ఈఎఫ్లోకి చేరారని, ఐటీ రంగంలో అభివృద్ధి వేస్తానని, తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులుడాక్టర్రామచంద్ర,ఎండీనాగభూషణంలకుకృతజ్ఞతలు తెలియజేశారు.

# త్వరలో నూతన టెక్స్‌టైల్స్ పాలసీ

90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేయనున్నట్లు తెలిపారు.2015 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేనేతలకు ఆసరాగా ఉండేలా ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకు 90 ఎకరాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు.తరవాత వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల మాదిరిగా చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. పేదల ఇళ్ల పేరుతో ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్కులో 14 ఎకరాలను వైసీపీ ప్రభుత్వం కేటాయించిందన్నారు..ఈ నిర్ణయంపై తాము కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి టెక్స్ టైల్స్ పార్కు భూములను కాపాడా మన్నారు.2014నుండి 2019 వరకూ చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎమ్మిగనూరులో కచ్చితంగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తద్వారా 5 వేల మందికి ఉపాధి కల్పించబోతున్నామన్నారు.ఎమ్మిగనూరుతో పాటు రాయదుర్గం, మైలవరం, పామిడిలలో టెక్స్ టైల్స్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. చీరాలలో హ్యాండ్లూమ్ పార్క్ తో పాటు టెక్స్ టైల్స్ పార్కు కూడా ఏర్పాటు చేస్తామన్నారు.చేనేతలను అన్ని విధాలా ఆదుకోవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.త్వరలోనే టెక్స్ టైల్స్ పాలసీ తీసుకురాబోతున్నామన్నారు.చేనేతలను అన్ని విధాలుగా ఆదుకోవాలన్న లక్ష్యంతో దూరదృష్టితో 2014-19లో రాష్ట్ర వ్యాప్తంగా టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటుకు చంద్రబాబు నాయుడు అప్పట్లోనే నిర్ణయించడం జరిగిందన్నారు. తరవాత వచ్చిన జగన్ వాటిని అభివృద్ధి చేయకపోగా, వ్యవ స్థలను నిర్వీర్యం చేశారన్నారు.ప్రభుత్వ భూములు కబ్జా చేయడం,దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరే అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ వీవర్ శాలను ఏర్పాటు చేసి... చేనేతలకు అండగా నిలిచార న్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలలు ఏర్పాటు చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందన్నారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి వీవర్ శాలల ఏర్పాటుకు ముందుకు రావడం జరిగిందన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి సంస్థల సాయంతో రాష్ట్రంలో పలుచోట వీవర్ శాలలు, కస్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నేతన్నల సంక్షేమానికి నిధులు తీసుకువస్తామన్నారు.చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేస్తామన్నారు.ధర్మవరంలో మెగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు రూ.30 కోట్ల నిధులను కేంద్రం నుంచి రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంజూరు చేయించారన్నారు.చేనేత రంగానికి, నేతన్నకు తమ ఎన్డీయే ప్రభుత్వం పూర్వ వైభవం తీసుకురానుందని మంత్రి సవితమ్మ వెల్లడించారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు తీర్మానం పట్ల హర్షం

– మడకశిరకు కళ్యాణి స్ట్రాటిజిక్ సిస్టం పరిశ్రమ రావడం సంతోషదాయకం – ఎమ్మెల్యే టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర, నవంబర్ 21,మనంన్యూస్:** రాయలసీమలోని కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గం ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల మడకశిర ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానములు పాలక మండలి సభ్యులు తమ హర్షం వ్యక్తం చేసారు. బుధవారం క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం పట్ల గురువారం అసెంబ్లీ సమావేశంలో రాజు తనదైన శైలిలో మాట్లాడుతూ రాయలసీమ వాసిగా తాను మొదట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటు చేయడంవల్ల రాయలసీమ జిల్లాల ప్రజలకు జరిగే మేలు, వాటి ఉపయోగలను సభలో స్పష్టంగా వినిపించారు. ఎన్నికల్లో ఎన్డిఏ బాగ స్వామ్య పార్టీలు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలు అమలుకు సిఎం, డెప్యూటీ సిఎంలు ముందడుగు వేస్తుండడం మంచి శుభ పరిణామం అన్నారు. మడకశిరలో రూ 1430 కోట్లతో కళ్యాణి స్ట్రాటిజిక్ సిస్టం లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటుతో 565మందికి ఉద్యోగఅవకాశాలు రావడం పట్ల రాజు హర్షం వ్యక్తం చేసారు.

# రబీ సాగు పంటలకు భీమా సదుపాయంను సద్వినియోగం చేసుకోండి

– ఎఓ మంజునాథ్



**గుడిబండ, నవంబర్ 20,మనంన్యూస్:** 2024-25 రబీ సీజన్లో వివిధ పంటలు సాగుచేసుకున్న రైతులకు ప్రభుత్వం కల్పించిన పంటల భీమా సదుపాయంను చేయించుకుని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అమరా పురం మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో రబీ సాగు చేసుకున్న రైతులు వివిధ పంటలకు భీమా ప్రీమియం చెల్లించుకోవాలన్నారు. బ్యాంక్ ద్వారా పంట రుణాలు పొందని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ నందు నేరుగా ప్రీమియం కట్టుకోవచ్చన్నారు. ఆధార్,బ్యాంక్ పాస్ బుక్,పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ ధ్రువీకరణ పత్రాలతో పాటు అనుసంధానమైన ఫోన్ నంబర్ జత పరచి మీ సేవా కేంద్రం, లేదా పోస్టు ఆఫీస్ లలో లేదంటే రైతులు నేరుగా ఎన్సిఐపి పోర్టల్ ద్వారా ఆన్ లైన్లో కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ 15వరకు, వేరుశనగ, టమోటోలకు డిసెంబర్ 31వరకు వరి పంటలకు రైతులు ప్రీమియం చెల్లించుకునేందుకు అవకాశం ఉందని ఆయన వివరించారు. పంటల వారిగా వరి పంటకు ఎకరమునకు రూ 630.వేరుశనగ రూ 480.టమోటా రూ 1600 ప్రకారం ప్రీమియం చెల్లించాలని ఎఓ మంజునాథ్ తెలిపారు.

# ఎడారి నివారణకు ప్రత్యేక నిధులివ్వండి

అసెంబ్లీలో కాలవ వినతి



**రాయదుర్గం నవంబర్ 21 మనంన్యూస్ :** నియోజకవర్గంలో శరవేగంగా విస్తరిస్తోన్న ఎడారీకరణను నివారించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఉదయం ఆయనఏపీఅసెంబ్లీప్రశ్నోత్తరాల సమయంలో ఎడారీకరణ నివారణ గురించి మాట్లాడారు. అనంతపురం జిల్లాలో రాయదుర్గం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమన్నారు. జై సల్మేర్ తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతం రాయదుర్గమన్నారు. ఈ నియోజకవర్గంలో 20 వేల ఎకరాల్లో ఇప్పటికే ఏడారి ఛాయలు అలుముకున్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఎడారి దృశ్యాలను గతంలో సినిమాల్లో కూడా షూట్ చేశారని తెలిపారు. ఏడారీకరణనివారణకోసం 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇసుక దిబ్బలను తరలించడానికి ఉపాధి హామీ నిధులను వినియోగించి రైతులకు సహకారం అందించారన్నారు. వెనుకబడినప్రాంతాలకుకేంద్రంనుంచిఅందేనిధుల్లోరాయదుర్గం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# మహావృక్షాలు కూల్చివేత,వీరికి బాధ్యత లేదా...కరువు జిల్లాలో వేల చెట్లు నరికివేత

– నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎలక్ట్రిసిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలి – ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు



**పుట్టపర్తి నవంబర్ 21 మనంన్యూస్ :** ఆనాటి నుండి ఈనాటి వరకు విద్యార్థులు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల్లో నేర్చుకుంటున్న పాఠాలు "అశోకుడు రోడ్డు కిరువైపులా చెట్లు నాటించెనుఅని మన ఉపాధ్యాయులు రోజు మన పిల్లలకు బోధిస్తూనే ఉన్నారు.కానీ ఇప్పుడేమో....ఆ నాటిన చెట్లను విద్యుత్ అధికారులు నరికేశారు" ఇది ఇప్పటి దుస్థితి...మరి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో భగవాన్ సాయిబాబా జన్మ దిన వేడుకలను పురస్కరించుకొని ఇదే అదునుగా కరెంటు స్తంభాలకు అడ్డు వస్తున్నాయన్న నెపంతో అవసరం ఉన్నా... లేకున్నా...మహా వృక్షాలను విద్యుత్ అధికారులు నేలమట్టం చేస్తున్నారు. చట్టాలను ఉల్లంఘించి మరీ కరువు జిల్లాలో వేల చెట్లు నరికివేస్తున్నారు.మరి ఇలాంటి ప్రకృతిని నాశనం కలిగే విధంగా ప్రవర్తిస్తే భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అంగీకరిస్తారా...? ప్రకృతిని విధ్వంసం చేస్తే మహనీయులు ఒప్పుకుంటారా...? మరి ఇంత చేస్తున్న పై అధికారులు మాత్రం తమకేమీ సంబంధం లేనట్టు .. తమకేమీ పట్టనట్టు... ఎవరి దారిన వారు వెళ్ళిపోతున్నారు. చెట్లను కాపాడాల్సిన వాళ్లు ఈ పని మాది కాదులే అన్న తీరున కండ్లు మూసుకొని వెళుతున్నారు. ప్రకృతి లేనిదే వారు జీవించగలరా. ముంబై లాంటి పట్టణాలకు వెళ్లి ఆరోగ్యంగా ఉండగలరా. ఇప్పటికైనా అధికారులు మారాలి కరువు జిల్లాలో ప్రకృతిని కాపాడాలని ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు తెలిపారు.

# రాయలసీమలో హై కోర్టు ఏర్పాటుకు సీఎం చంద్రబాబు పునరాలోచించాలి

అఖిలభారత న్యాయవాదుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. భాస్కర్ రెడ్డి



**పెనుకొండ నవంబర్ 21 మనంన్యూస్ :** రాయలసీమలో హై కోర్టు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పునరాలోచించాలనిఅఖిలభారత న్యాయ వాదులు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం. భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురు వారం పెనుకొండ పట్టణంలోని తన కార్యాలయంలో అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కర్నూల్లో హై కోర్టు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి హైకోర్టు ఏర్పాటు పనులకు సన్నద్ధం అయిన తరుణంలో ప్రభుత్వం మారడంతో కూటమి ప్రభుత్వం కూడా రాయలసీమలోని కర్నూల్లో హైకోర్టు ఏర్పాటు చేస్తుందని రాయలసీమలోని న్యాయవాదులు భావించారని తెలిపారు.అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేస్తామనిచెప్పడంతోరాయలసీమలోనిన్యాయవాదులు నిరసన గళాన్ని వినిపిస్తూ కోర్టు విధులు బహిష్కరణలు చేస్తున్నారని తెలిపారు. కర్నూల్ లోనిహైకోర్టుతోపాటుమానవహక్కులకమిషన్కూడాఅమరావతికి తరలిపోతోందన్న వాదనలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు.

# సింగనమల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎంని కోరిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీకి ధన్యవాదాలు

రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్



**సింగనమల నవంబర్ 21 మనంన్యూస్ :** సింగనమల నియోజకవర్గం అభివృద్ధి కొరకు నియోజవర్గంలోని సమస్యలకు నిధుల కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తెలియజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ కి ప్రత్యేక కృతజ్ఞతలు అని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు. నియోజకవర్గంలోని సింగనమల మండల కేంద్రంలోని మరువ కొమ్మ బ్రిడ్జి కొరకు అదే విధంగా చాగల్ రిజర్వాయర్ ముంపు గ్రామాలు ఉల్లికల్లు, ఉల్లికంటి పల్లి,ఆర్ అండ్ ఆర్ కొత్త ప్యాకేజీకి నిధులు కేటాయించాలని అదే విధంగా రాచేపల్లి లెదర్ ఫ్యాక్టరీని పునర్ ప్రారంభించాలని నియోజకవర్గాన్ని ఆరు మండలాలని కరువు మండలాలుగా ప్రకటించాలని నియోజకవర్గం లోని అన్ని గ్రామాల రైతులకుసాగునీరు త్రాగు నీరు అందించాలని వీటి అన్నిటి సమస్యల పైన అసెంబ్లీలోసభదృష్టికి తీసుకు వెళ్లడంఅదేవిధంగాసీఎం చంద్ర బాబు నాయుడు దృష్టికి అదేవిధంగా ఆయా శాఖల సమస్యలపై ఆయా శాఖల మంత్రులకు నియోజకవర్గ సమస్యలనువారిదృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కొరకు నిధులు కేటాయించాలనికోరడం నియోజకవర్గ అభివృద్ధికొరకునిరంతరంశ్రమిస్తున్న ఎమ్మెల్యే శ్రీ బండారు శ్రావణి శ్రీ కి నియోజకవర్గ ప్రజల తరఫున మాసూలు చంద్రమోహన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# ఫ్రీహోల్డ్‌లో రిజిస్టర్ అయినా రికార్డుల సిసిఎల్ఏ ఆదేశాల మేరకు ప్రొఫార్మాలో నమోదు చేయాలి

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి, నవంబర్ 21 మనంన్యూస్ :** ఫ్రీహోల్డ్‌లో రిజిస్టర్ అయినా రికార్డుల సిసిఎల్ఏ ఆదేశాల మేరకు ప్రొఫార్మాలో నమోదు చేయాలి అని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత మండలాల తాహసిల్దారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లాలోని డివిజన్లో పరిపాలన అధికారులతో,తాహసిల్దారుల, డిప్యూటీ తాహసిల్దార్లతో , వీఆర్వోలతో ఫ్రీహోల్డ్ సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫ్రీహోల్డ్ రిజిస్ట్రేషన్ సంబంధించి రికార్డులు వారిగా పరిశీలన పేరుతో ప్రొఫార్మాను కూడా రూపొందించింది. వాటిని మీకు అందజేయడం జరిగిందని ఈ ప్రొఫార్మాలో సంబంధిత వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఇందులోఏమైనాలొసుగులుఉంటే తెలియజేయాలని సూచించారు. లబ్ధిదారుడి వివరాలను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా సేకరించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించి సిసిఎల్ఏ ఇచ్చిన ప్రొఫార్మా ప్రకారము పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధమండలాల ఎమ్మార్వోలు, డివిజన్ పరిధిలోని పరిపాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టగొడుగులగా వెలిసిపోతున్న ఆర్ఎంపీ డాక్టర్

– ఎలాంటి అనుమతి లేని మెడికల్ స్టోర్స్

– ఆర్ఎంపి మత్తులో పడుతున్న రోగులు

**నంబులపులకుంట నవంబర్ 21 మనంన్యూస్ :** వైద్యో నారాయణ హరి రోగులకు వైద్యులు దేవుడితో సమానం అంటారు. సమాజంలో ధనిక పేద అని తేడా లేకుండా ప్రతి మానవుడికి వైద్యం అవసరం అవసరమయ్యే జనాభా తగ్గట్టు వైద్య లేనందున సర్కార్ వైద్యులు ప్రజలందరికీ సరైన సమయంలో అందుబాటు లేనందున అరకొర వైద్యం తెలిసినవారు ఆర్ఎంపీ డాక్టర్లు పుట్టగొడుగుల ప్రధమ చికిత్స కేంద్రాలను ఏర్పాటుచేసి ముసుగులో తమ సొంత పరిజ్ఞానంతో రోగుల జీవితాలతో ఆడుకుంటున్నారు ఈ పరిస్థితి మండల కేంద్రం మండల పరిధి ఉండే కొంతమంది ఆర్.ఎం.పి డాక్టర్లు మెడికల్ ప్రాక్టీస్ పేరుతో చాలామంది వైద్యం చేస్తున్నారు వీరిలో కొంతమంది పేరు ప్రఖ్యాతలుగాంచిన డాక్టర్ వద్ద ప్రాక్టీస్ చేసినావని ఆ సర్టిఫికెట్ తెచ్చుకొని సొంత వైద్యశాలను ఏర్పాటు చేసుకున్నారు.ఇప్పుడున్న సీజన్లో చిన్నపాటి జ్వరం వచ్చిన వచ్చిన రోగికి హడావుడి చేసి భయం పుట్టించి వివిధ టెస్టు చేసి షిఫ్ట్ రాసి వివిధ వైరల్ ఫీవర్ అని గుర్తిస్తారు ఆ తర్వాత గ్లూకోజ్ బాటిల్ ఎక్కించి చికిత్స చేస్తారు కానీ వీరు బిల్లు మాత్రం వేలల్లో ఉంటుంది ఇలా ఒకరు ఒక వారం రోగిని మళ్లీ రావాలంటూ చెపుతారు రోగం స్తుతిమించిపోతే ఈ రోగం చాలా ప్రమాదగా ఉంది మా ప్రయత్నం మేము చేసాం అంటూ వాళ్ళ అనుసంధానం ఉన్న కార్పొరేట్ హాస్పిటల్‌కి పంపుతారు. ఈ విషయం మీద మండల ప్రజలు ఆర్ఎంపీ డాక్టర్లకి సొంతం వైద్యం చేసే అర్హత ఉన్నది వీరికి ప్రభుత్వం వారు పర్మిషన్ ఇచ్చినది ఆర్ఎంపీ డాక్టర్ అంటే గాయాలకు మందు వేయడం కట్లు కట్టడం మాత్రమే కానీ వీరు అర్హత మించి స్థాయిలో రోగులకు వైద్యం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధితజిల్లాస్థాయి అధికారులు స్పందించి ఆర్ఎంపీ డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలన మండల ప్రజలు కోరుతున్నారు.

## సామాజిక సేవకుడు చల్లా కిషోర్ చౌదరికి ఘన సన్మానం



**కణేకల్ నవంబర్ 21 మనంన్యూస్ :** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అన్ని రంగాలలో ముందుండి ప్రజా సేవయే ప్రథమ కర్తవ్యం గా భావించే రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి ని గుర్తించి పౌర గ్రంథాలయం అధికారి శ్రీనివాసులు, సరస్వతి విద్యా మందిరం ప్రధానోపాధ్యాయులు తిరుమల రావు, సీనియర్ జర్నలిస్ట్ లింగ ప్రసాద్, తెలుగు పండితులు మూర్తి, ఉజ్వల హెూమ్ నిర్వాహకులు శ్యామల, రోజ్లీ రాజేష్, ఉమాదేవి తదితరులు ఘనంగా జ్ఞాపిక, (మెమెంటో )దుష్యాలు వలతో సన్మానించారు. ఈ సందర్బంగా అతిథులు అందరు ప్రసంగిస్తు సామాజిక, ప్రజా చైతన్యం నిత్యం పరితపించే చల్లా కిషోర్ చౌదరి లాంటి వారిని సన్మానం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్న వారు కొనియాడారు.

## రోడ్డు గుంతలు పూడ్చిన పోలీసులు



**చెన్నేకొత్తపల్లినవంబర్ 21 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాలతో, ధర్మవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మరియు రామగిరి సర్కిల్ సిఐ శ్రీధర్ సూచనల మేరకు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని నాగసముద్రం గేటు నుండి ధర్మవరం వెళ్లే ప్రధాన రహదారి లో ఉన్న గుంతలను స్థానిక పోలీసులు మట్టి వేసి గుంతలను పూడ్చడం జరిగిందని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. వాహనదారులు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## బాల్ బాడ్మింటన్ పోటీలలో యనమలపల్లి విద్యార్థుల ప్రతిభ

**పుట్టపర్తి నవంబర్ 21 మనంన్యూస్ :** అండర్ 19 విభాగంలో స్కూల్ గేమ్స్ బాల్ బాడ్మింటన్ పోటీలలో పుట్టపర్తి మండల పరిధిలోని యనమల పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల9,10వ తేదీల లోపశ్చిమగోదావరిజిల్లాఏలూరులో నిర్వహించిన అండర్ 19 బాలికల విభాగంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు రాష్ట్రస్థాయి పోటీలలో ద్వితీయ స్థానంలోనిలిచారు. అదేవిధంగాబాలురవిభాగంలోఅనంతజిల్లా జట్టును నాలు గో స్థానంలోనిలిపారు. జిల్లాకుప్రాతినిధ్యంవహించిరాష్ట్రస్థాయిపోటీలలో ద్వితీ య, నాలుగవస్థానంలోప్రతిభకనబరిచినవిద్యార్థులనుపాఠశాలప్రధానఉపాధ్యాయులుసుధాకర్పిడిరమేష్బాబుపాఠశాలసిబ్బందివిద్యార్థులను అభినందించారు.



## ఎన్.హెచ్ 544డి పనులను సకాలంలో పూర్తి చేయాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, నవంబర్ 21 మనంన్యూస్ ప్రతినిధి :** జిల్లాలో ఎన్.హెచ్ 544డి పనులను సకాలంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని తాడిపత్రి మండలంలోని తాడిపత్రి, ఎర్రగుంటపల్లి, పెద్ద పొడమల, తాడిపత్రి గ్రామాల వద్ద, పుట్లూరు మండలం కొండాపురం వద్ద, పెద్దపప్పూరు మండలంలోని ముచ్చుకోట, నార్పల మండలం వెంకటంపల్లి వద్ద, సింగనమల మండలం చక్రాయపేట, పెరవలి గ్రామాల వద్ద, బుక్కరాయ సముద్రం మండలంలో కొర్రపాడు, బొడిగానిదొడ్డి రహదారికి భూసేకరణకు వెళుతున్న గ్రామాల పరిధిలో చేపడుతున్న ఎన్.హెచ్ 544డి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా త్వరగా చేపట్టాలన్నారు. జిల్లాలోని అనంతపురం వద్దనున్న సోముల దొడ్డి, బుక్కరాయసముద్రం, సింగనమల, నార్పల, పెద్దపప్పూరు, పుట్లూరు, తాడిపత్రి మండలాల గుండా ఎన్.హెచ్ 544డి రహదారి నిర్మించడం జరుగుతుండగా, ఆయాచోట్ల ఆగిన పనులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న నిర్వాసితులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నిర్వాసితులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. భూసేకరణలో మిస్సయిన భూములను విచారించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత తహసిల్దార్‌లను జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఆర్డీఓ కేశవ నాయుడు, ఆయా మండలాల తహసిల్దార్ లు పుణ్యవతి, రజాక్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మరో రూపం

### - కోతిపై కాలనీవాసుల ప్రేమ...సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు

**సోమందేపల్లి టౌన్ నవంబర్ 21 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి(నక్కలగుట్ట) కాలనీ వద్ద వీధి కుక్కలు కోతిపై దాడి చేశాయి. ఈ దాడిలో అక్కడికక్కడే చనిపోయిన కోతికి హిందూ సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. అక్కడే ఉన్న ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లి ఆ వానరానికి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి (నక్కలగుంట) కాలనీకి చెందిన సుమారు 35 మందికి పైగా కాలనీవాసులు పాల్గొన్నారు. కోతిపై కాలనీ వాసులు చూపిన ప్రేమ, మానవత్వాన్ని గ్రామంలోని ప్రజలు ప్రశంసిస్తూ వారిని అభినందిస్తున్నారు. వీధి కుక్కల దాడిని ప్రతిఘటించి కోతిని కాపాడాలని మానవత్వంతో సూర్య వెలుగు సత్యసాయి జిల్లా బ్యూరో బి శ్రీనివాసులు ప్రయత్నించారు. అప్పటికే తీవ్ర గాయాల పాలైన కోతి మృతి చెందడం జరిగింది. ఆవేదనతో కూడిన బరువెక్కిన హృదయంతో శీను తో పాటు, కబాబ్ అంజి, బోయ నాగభూషణ, బోయ బొట్టు శీన, మాల హనుమంతు,బోయ హనుమంతు తదితరులు అంత్యక్రియలు నిర్వహించారు.



## కర్నూలు నుండి కోర్టుల తరలింపు తగదు

### - మూడు రోజులపాటు న్యాయవాదుల విధుల బహిష్కరణ



**హిందూపురం నవంబర్ 21 (మనంన్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కర్నూలు నుండి లోకాయుక్త, మానవ హక్కుల న్యాయస్థానాలను అమరావతికి తరలింపుకు నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో సమావేశమైన న్యాయవాదులు ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. బుధవారం నుండి మూడు రోజులపాటు విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. అనంతరం అసోసియేషన్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వాలు ఉన్న న్యాయస్థానాలను అమరావతికి తరలించేందుకు చర్యలు తీసుకోవడం శోచనీయమన్నారు. కర్నూలును న్యాయ రాజధానిగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారీగాఆందోళనకార్యక్రమాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేంద్ర, సిద్దు, శివశంకర్, మురళి, సంపత్ కుమార్, ఉదయ సింహారెడ్డి, సుధాకర్, మనోహర్ రెడ్డి, ఆసిఫ్,ఆంజనేయులు,మనోహర్,రత్నకుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సంజ్ పోలీసులు

**తనకళ్ళు,నవంబర్ 20(మనంన్యూస్):** తనకల్లు ప్రోహిబిషన్ ఎక్సజ్ స్టేషన్ సంయుక్తంగా నిర్వహించిన దాడులలో తనకల్లు మండలంలోని ఏనుగు గుండు తండాలో ఒక ఆడ మనిషి దగ్గర 40 కర్ణాటక మద్యం బాటిల్స్ ను గురువారం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఎక్సంజె సిఐమాట్లాడుతూమండలంలో ఎక్కడ అయిన కర్ణాటక మధ్యాన్ని విక్రయించిన లేదా నాటుసారాయిఅమ్మబడుతున్నవెంటనేసమాచారాన్ని ఎక్స్ఛేంజ్ పోలీసులుఅందజేయాలని,ఈ సందర్భంగా తెలియజేశారు. కర్ణాటక మధ్యాన్ని ఎవరు అమ్మినఎంతటివారినైనాక్షమించేదిలేదనిఈసందర్భంగాకోరారు. ఈ కార్యక్రమంలోఎక్సజ్సిఐమారుతిరావు,ఎక్సేంజ్ఎస్ఐజీలానిబాషా, హెడ్కానిస్టేబుల్ చంద్రశేఖర్కానిస్టేబుల్స్శిరీష,విట్టల్ పాండే, రామాంజినేయులు పాల్గొన్నారు.



## నామకరణ వేడుకల్లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి



**మడకశిర, నవంబర్ 21,మనంన్యూస్:** మడకశిర మండలం జమ్మానపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నిడిమామిడమ్మ దేవాలయంలో గురువారం జరిగిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి సోదరుడి కుమారుని నామకరణం, కేశఖండన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, టిడిపి మండల కన్వీనర్ తదితరులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు శ్రీ లక్ష్మీనిడిమామిడమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బికె పార్థసారథి కుమారుడు సాయి కళ్యాణ్, టీడీపీ అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ,మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య, మండలకన్వీనర్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కొంకల్లు కృష్ణ మూర్తి,గౌడనహల్లి, జమ్మానిపల్లి, తురకవాండ్లపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్డమ్ ఆటో స్టాండులో టిప్పు సుల్తాన్ జయంతోత్సవాలు



**హిందూపురం నవంబర్ 21 (మనంన్యూస్) :** స్థానిక పట్టణంలోని త్యాగ రాజనగర్ గుడ్డము ఆటో స్టాండ్ లో టిప్పు సుల్తాన్ జయంతోత్సవాలు గుడ్డమ్ గాజీ బ్రదర్స్ ఆధ్వర్యంలో గురువారం మొహమ్మద్ షరీఫ్ ఆధ్వక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులు పాల్గొని భారత మాతృభూమి కోసం ఆశువులు బాసిన షహీద్ టిప్పు సుల్తాన్ అమర్ హై జోహార్ టిప్పు సుల్తాన్ అంటూ జయంతి సందర్భంగా పూల వర్షం కురిపిస్తూ బాణా సంచా పేల్చారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా అఖిల భారత షహీద్, టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మరియు మౌలానా ఫయాజ్ ప్రసంగిస్తూ హిందూ ముస్లింలు ఈ దేశానికి రెండు కళ్ళని దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన షహీద్ టిప్పు సుల్తాన్ లాంటి అమర వీరులను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధి జాతీయ సమైక్యత దేశ సుస్థిరత కోసం పాటు పడాలని ఒకే తల్లి పిల్లల్లా బ్రతుకీడ్చాలని మత సామరస్యం, పరమత సహనం సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణం కోసం సామాజిక సేవలను చేస్తూ ప్రజలకు అం దుబాటులో సేవలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల సంఘం నాయకులు వెంకట రమణ, మూర్తి,శ్రీధర్ బద్రి ముతవల్లీ అన్సార్ మతవల్లీరఫీక్, డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, ఎండి ఇస్మాయిల్ , అల్లా బకాష్, కలీం ,ఉమర్, ఇమ్రాన్ బేగ్ ఘజి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లాని మర్యాద పూర్వకంగా కలిసిన సినీ నటులు వెల్లంకి నాగినీడు



**హిందూపురం నవంబర్ 21 మనంన్యూస్ :** స్థానిక పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు తెలుగు సినిమాలలో నటించిన తెలుగు సినీ నటులు వెల్లంకి నాగినీడు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు శ్రీ యం.యచ్ ఇనాయతుల్లా గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరు కలయిక భగవంతుని సంకల్పమని భావించి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ కొద్దిసేపు తమ అనుభవాలను నెమరు వేసుకుంటూ చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వెల్లంకి నాగినీడు మాట్లాడుతూ ఇన్ని రోజులు వృత్తిపరంగా సమాజానికి సేవలు అందించిన తరుణంలో చివరగా ఒక శాశ్వతమైన సేవకు సంకల్పం చేసి నాంది పలకడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక ప్రాంతంలో దాదాపుగా 90 ఎకరాలు భూమిని కొనుగోలు చేసి ఆ ప్రదేశంలో పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పేద విద్యార్థులకు ఉచితముగా విద్యా సేవలందించి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా తరగతులు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. అందులో భాగంగా శాశ్వతంగా ఆ ప్రదేశంలో పేద విద్యార్థులకు ఎల్లకాలము విద్యా సేవలతో పాటు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా విద్యా సంస్థను స్థాపిం చడం జరుగుతూ ఉందని తెలిపారు. అతి తొందరలోనే ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభోత్సవానికి ఇనాయతుల్లాని ఆహ్వానిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇదే సమయంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ హిందూపురంఅసెంబ్లీకోఆర్డినేటర్ యం.ఇ.కిఫాయతుల్లాని కూడా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ వెల్లంకి నాగినీడు సేవా దృక్పథానికి అభినందిస్తున్నానని అన్నారు.సమాజంలో మంచి సేవలు అందించే సేవాగుణం కలిగిన వెల్లంకి నాగినీడు తనను కలవడం హర్షించదగ్గ విషయం అన్నారు. తెలుగు సినీనటులువెల్లంకినాగినీడు సేవలలో పాల్గొంటానని ఈ సందర్భంగా ఇనాయతుల్లా పేర్కొన్నారు.

# పాఠశాలల పని వేళలు పెంచడం విరమించాలి : ఎస్టీయూ



**అనంతపురం, నవంబర్ 21, మనంన్యూస్ :** కనేకల్ మండలంలో గురు వారం ఎస్టీయూ సభ్యత్వ స్వీకరణ, సమస్యల సేకరణను పులచెర్ల, కనేకల్ క్రాస్, యర్ర గుంట, గణిగెర, మాళ్యం, జక్కల ఉడికి తదితర పాఠశాలల్లో కార్యక్రమం చేపట్టారు. ఈ సంధర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల పని వేళలు పెంచడం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పిల్లలకు ఇబ్బంది కరమైన విషయమని, దీనిని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో మారుమూల గ్రామాల్లోని బాలికలు ఉన్నత పాఠశాలల్లో చదువుతూ పెంచిన సమయ పాలన వలన ఇంటికి వెళ్ళుటకు సాయంత్రం వేళల్లో చీకటి పడి ఇబ్బందులకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కావున పాఠశాలల పని వేళలు పెంచడం సమంజసం కాదు. పిల్లలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రయోగాన్ని తక్షణమే ప్రభుత్వం విరమింప చేయాలని, అలాగే అపార్ ప్రక్రియను ప్రతి గంట గంటకు ప్రోగ్రెస్ ఎలా ఉందని ప్రధానోపాధ్యాయులుని వాకబు చేయడం వలన వారు మానసికంగా చాలా ఇబ్బంది పడుతున్నారని, దీని ప్రభావం వలన బోధన కుంటుపడే అవకాశం ఎక్కువగా ఉన్నదని, అపార్ కార్యక్రమ బాధ్యతల నుండి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను తొలగించాలని డిమాండ్ చేశారు. దీర్ఘ కాలంగా పెండిరగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు, డీఏలు, పీఎఫ్ లోన్లు, ఫైనల్ పేమెంట్‌లు, ఏపీజీఎల్ఐ, లోన్లు, ఆర్జిత శెలవుల బకాయిలు తక్షణమే ఇవ్వాలన్నారు. 12వ పీఆర్సీ ఆలస్యం అవుతున్న నేపథ్యంలో 30శాతం ఐఆర్ ఇవ్వాలని, అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్‌లకు లెక్చరర్లగా పదోన్నతులు ఇవ్వాలని కోరారు. కేజీబీవీ స్టాఫ్‌కు ఎంటీఎస్ అమలు చేయాలని, మున్సిపల్ టీచర్లకు స్కూలు అసిస్టెంట్‌ల పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యదర్శి వి.రామక్రిష్ణ, మండల సీనియర్ నాయకులు పి.కిరణ్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటికి డాక్టరేట్

– ఘనంగా సన్మానించిన అధ్యాపక బృందం విద్యార్థులు



**మడకశిర, నవంబర్ 21,మనంన్యూస్:** మడకశిర ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జె. మద్దిలేటి కి డాక్టరేట్ దక్కడంతో గురువారం కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ప్రిన్సిపాల్ మద్దిలేటి కర్నూలులోగల రాయలసీమ విశ్వ విద్యాలయంలో ఫిజిక్స్ విభాగంలో ప్రొఫెసర్ సి.వి.కృష్ణారెడ్డి పర్యవేక్షణలో 'మాదికరణంచేసిన నికెల్–కోబాల్ట్ ఫెర్రోట్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టరేట్ పొందిన కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటినికళాశాలబోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మాట్లా డుతూ మద్దిలేటి చేసిన పరిశోధన ట్రాన్స్ఫార్మర్ కోర్, సమాచార నిక్షిప్తం, సున్నిత అయస్కాం తాలు, విద్యుత్ నిరోధకాలలో ఉపయోగపడు తుందని ఇది సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. అలాగే ఒక వ్యక్తి జీవితంలో అత్యున్నతమైనటువంటి డాక్టరేట్ను సాధించినటువంటి తమ కళాశాల ప్రిన్సిపల్ మద్దిలేటిని సన్మానించడం తమ గౌరవంగా భావిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ సేవలను స్ఫూర్తిగా తీసుకొనిమిగిలినసిబ్బందికూడా కళాశాలలో ప్రస్తుతం ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థులుకూడాతమజీవితంలోడాక్టరేట్‌సాధించడానికి కృషి చేయాలన్నారు. నిజజీవితంలో అత్యున్నత శిఖరాల నుసాధించాలని వారుఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మరూరులో తెదేపా నాయకులు ఇంటింటా పర్యటన



**రాప్తాడు,నవంబర్ 21, మనంన్యూస్ :** రాప్తాడు మండలం మరూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరయ్య ఆధ్వర్యంలో ఇంటింటా పర్యటించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించి... సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు కదిరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు మండల సమన్వయకర్త ధర్మవరపు మురళి ఆదేశాల మేరకు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గురువారం సాయంత్రం దాదాపు 100 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను సభ్యత్వం నమోదు చేయించామన్నారు. నిర్ణీత సమయంలో నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలి



**రాప్తాడు, నవంబర్ 21, మనంన్యూస్:** రాప్తాడు మండలంలోని పల్లె పల్లెనా ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొని ఉపయోగంలోకి తీసుకురావాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు. గురువారంఎంపీడీవోకార్యాల యంలో ఎంపీడీవో మాట్లాడుతూప్రపంచమరుగుదొడ్ల దినోత్సవ కార్యక్ర మం సందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మించుకొనివినియోగంలోకితీసుకురావాలన్నారు. ప్రజలందరూ మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అనంతపురం నవంబర్ 21 మనంన్యూస్ :** ఆల్ ఇండియా వాల్మీకి గెజి టెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా వాల్మీకి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యుడు,రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్‌బి.ఈశ్వర్ఒకప్రకటనలోతెలియ జేశాడు. ఈనెల24వతేదీ ఆదివారం అనంత పురం సమీపంలోనినాగిరెడ్డిపల్లి గార్డెన్స్‌లో కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడంజరిగిందని,ఈకార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ తెలంగాణ వాల్మీకి గెజిటెడ్ ఆఫీసర్స్ అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని, వివరాల కోసం సెల్ నెంబర్ 8179192331 సంప్రదించగలరని ఆయన కోరాడు.

# ఘనంగా శ్రీ చోళమాంభదేవి శ్రీ ఆంజనేయ స్వామి తులసి మాతలకు దీపారాధన

**అమరాపురం, నవంబర్ 21 మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం గ్రామ దేవతలు శ్రీ చోళమాంభదేవి, శ్రీ ఆంజనేయస్వామి, తులసి మాతలకు కార్తీక మాసం సందర్భంగా గురువారం స్థానిక మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో దీపారాధనమహోత్సవం ను ఘనంగా నిర్వహించారు.శ్రీ చోళమాంభదేవి, శ్రీ ఆంజనేయస్వామి, దేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చోళమాంభదేవి ఆలయంకమిటి సేవా సమితి నిర్వాహకులు,మహిళాసేవాసమితి సభ్యులు, మహిళలు, భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



# రాంపురం పంచాయతీలో 800 టిడిపి సభ్యత్వాలు నమోదు



**పెనుకొండ నవంబర్ 21 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని రాంపురం పంచాయతీలో టిడిపి సభ్యత్వ నమోదును పెనుకొండ నియోజకవర్గం రైతుసంఘం ఉపాధ్యక్షుడు నాగప్ప 800 సభ్యత్వాలు నమోదు పూర్తి చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షుడు నాగప్ప మాట్లాడుతూ... గత మూడు రోజుల నుండి గిరి తో పాటు వెళ్లి రాంపురం పంచాయతీలో మొత్తం 3500 ఓటర్లు ఉండగా రాంపురం గ్రామంలో మూడు రోజులుగా 800 సభ్యత్వాలు నమోదు పూర్తి చేశామన్నారు. ఇంకా 1500 వరకు సభ్యత్వాలు నమోదు చేస్తానని నాగప్ప తెలియజేశారు . ప్రతి ఇంటికి వెళ్లి ఒక సభ్యత్వ నమోదు వంద రూపాయలు కట్టి 800 సభ్యత్వాలు నమోదు చేశామన్నారు. సభ్యత్వం నమోదు చేసుకున్న ఏ కుటుంబానికి అయినా ప్రాణహాని జరిగితే ప్రభుత్వపరంగా ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందని నాగప్ప తెలిపారు. టిడిపి పార్టీ ఏర్పడినప్పటి నుండి నేను టిడిపి పార్టీలోనే కొనసాగుతున్నానని ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా సభ్యత్వాలు చేశామని నాగప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి,అంజి, హనుమంతు నాయక్, సూరి తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రబీ సాగు పంటలకు భీమా చేయించుకోండి



– ఎఓ వీరనరేష్

**గుడిబండ, నవంబర్ 20,మనంన్యూస్:** 2024-25 రబీ సీజన్లో వివిధ పంటలు సాగుచేసుకున్న రైతులు పంటల భీమా చేయించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ శాఖ అధికారి వీరనరేష్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో రబీ సాగు చేసుకున్న రైతులు వివిధ పంటలకు భీమా ప్రీమియం చెల్లించుకోవాలన్నారు. బ్యాంక్ ద్వారా పంట రుణాలు పొందని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ నందు నేరుగా ప్రీమియం కట్టుకోవచ్చన్నారు. ఆధార్,బ్యాంక్ పాస్ బుక్,పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ ధ్రువీకరణ పత్రాలతో పాటు అనుసంధానమైన ఫోన్ నంబర్ జత పరచి మీ సేవా కేంద్రం, లేదా పోస్టు ఆఫీస్ లలో లేదంటే రైతులు నేరుగా ఎన్‌సిఐపి పోర్టల్ ద్వారా ఆన్ లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ 15వరకు, వేరుశనగ, టమోటో లకు డిసెంబర్ 31వరకు వరి పంటలకు రైతులు ప్రీమియం చెల్లించుకునేందుకు అవకాశం ఉందని ఆయన వివరించారు.పంటల వారిగా వరి పంటకు ఎకరమునకు రూ 630.వేరుశనగ రూ 480.టమోటా రూ 1600 ప్రకారం ప్రీమియం చెల్లించాలని ఎఓ తెలిపారు.

# వ్యక్తి ఆత్మహత్య...



**సోమందేపల్లి టౌన్ నవంబర్ 21 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని వినాయక నగర్ కు చెందిన నవీన్ కుమార్ ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం సోమందేపల్లి కెనరా బ్యాంకు దగ్గరలో ఒక ఎలక్ట్రికల్ షాప్ నిర్వహిస్తున్న నవీన్ కుమార్ రాయల్ 34,షాపులోనే ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. మృతునికి తండ్రిఎస్‌వెంకటేశులురిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు, తల్లి పేరు శ్యామలమ్మ. నవీన్ కుమార్ రాయల్ కు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వగ్రామం సోమందేపల్లి మండలం గుడిపల్లి గ్రామం,గత రెండు సంవత్సరాల నుండి సోమందేపల్లి మండల కేంద్రమైన కెనరా బ్యాంకు సమీపంలో ఒక షాపు బాడుగకుతీసుకొనిఎలక్ట్రికల్‌ఎలక్ట్రానిక్స్, షాపు నిర్వహిస్తున్నాడు. గురువారం కొత్తపల్లి క్రాస్‌లోని తన షాపులోనే ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.పోస్టుమార్టంనిమిత్తంపెనుకొండప్రభుత్వఆసుపత్రికి తరలించారు.కేసునమోదుచేసుకొనిదర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.

# ఎంఎస్ఎం ఈ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి



– జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**పుట్టపర్తి ,నవంబర్ 21 మనంన్యూస్ :** ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు తో కలిసి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు,గ్రామ వార్డుసచివాలయాల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎంఎస్ఎంఈ సర్వే నిర్వహించడంలో మొబైల్ యాప్ ద్వారా వివరాల నమోదు వాటి విధి విధానాలపై పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎం ఎస్ ఎం ఈ సర్వే – 2024 ను తిరిగి ప్రారంభించడం జరిగిందని,అందువల్లఅన్ని ఎంఎస్ఎమ్ఈలు (పరిశ్రమలు, సేవా రంగాలు, వ్యాపార సంస్థలు) " ఉద్యం" రిజిస్ట్రేషన్ లో నమోదు కావాలని తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో సర్వేలో భాగంగా డివిజన్ స్థాయిలోని ట్రేడ్ అసోసియేషన్లను భాగస్వామ్యం చేసి అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకునేందుకు పరిశ్రమల శాఖ అధికారులు మరియు కమర్షియల్ టాక్స్ శాఖ తో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. పోటీతత్వ పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పరిశ్రమఅవసరాలపై స్పష్టమైన అవగాహన పొందడానికి ఎంఎస్ఎం ఈ యూనిట్ల లో సాంకేతిక ఉత్పత్తి మరియు నిర్వహణ నైపుణ్యాలలో గలకారణాలను గుర్తించడానికి ఈ సర్వే ప్రక్రియను లక్ష్యంగా పెట్టుకున్నదని కలెక్టర్ తెలిపారు. వ్యాపార కార్యకలాపాల అన్ని వివరాలు సర్వే యాప్‌లో పొందుపరచడం వల్ల దేశ ,రాష్ట్రఆర్థికాభివృద్ధినితెలుసుకొనుటకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ముఖ్యంగాసచివాల యాల పరిధిలోని సిబ్బంది అందరూ ఎంఎస్ఎం ఇ సర్వేలో పాల్గొనుటకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచి వాలయ నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, ఐపిఓలు సంజీవరాజు ,దుర్గేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ల అక్రమ ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలి

తాజా నోటిఫికేషన్ ద్వారా పారదర్శకంగా నియామకాలు చేపట్టాలి - ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు, ఆర్ఈఎఫ్ నేతలు డిమాండ్



**అనంతపురం, నవంబర్ 21 మనంన్యూస్ :** జిల్లాలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ల నియామకంలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి అసంబద్ధమైన నిర్ణయాలతో అక్రమాలకు పాల్పడిన అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి రూపొందించిన ఎంపిక జాబితాను వెంటనే రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల యల్లన్న, మీనుగ రామాంజనేయులు, ఆర్ఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాగభూషణం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హులను పక్కనపెట్టి ముడుపులు ముట్టజెప్పిన కొందరిని ఇంటర్వ్యూలు ఆహ్వానించి నియామక జాబితాను తయారు చేసి జిల్లా కలెక్టర్ ఆమోదం కోసం పంపారన్నారు. దాదాపు మూడు నెలల తర్వాత అదే జాబితాను జిల్లా కలెక్టర్‌తో ఆమోదింపజేసుకొనేందుకు ప్రస్తుత జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర శిక్ష ఏపీసీ ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు. కానీ ఆ జాబితాలో ముడుపులు ముట్టజెప్పుకున్న పైరవీకారుల్కెన కొందరు ఎంపిక జాబితాలో ఉన్నారన్నారు. కావున కలెక్టర్ గతంలో నడిచిన ఎంపిక ప్రక్రియను మొత్తం రద్దు చేసి కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియను చేపట్టాలని కోరారు. డీసీఈబీ నిధుల గోల్‌మాల్ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రస్తుత చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మిపై రేపో మాపో ప్రభుత్వం చర్యలు తీసుకోనున్న నేపథ్యంలో ఆమె నేతృత్వంలో జరిగిన ఎంపిక జాబితాలో కూడా పలు అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. అర్హులను కాదని అస్మదీయులను ఎంపిక చేశారన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు అందరూ వ్యతిరేకించిన తీవ్ర వివాదాస్పదమైన ఆ ఎంపిక జాబితాను వెంటనే రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరారు. వెంటనే తాజా నోటిఫికేషన్ ద్వారా పూర్తి పారదర్శకతతో అర్హుల్కెన ఉపాధ్యాయులను సెక్టోరియల్ అధికారులుగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సత్య సాయి బాబా జన్మదిన వేడుకలకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తికి రాక

జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**పుట్టపర్తి ,నవంబర్ 21 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయిబాబా 99 జన్మదిన వేడుకలకు ఈనెల22, 23న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పుట్టపర్తికి రానున్నారని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈనెల 22వ తేదీన విజయవాడ లోని గన్నవరం విమానాశ్రయం నుండి ఉదయం 11 గంటలకు బయలుదేరి బెంగళూరు విమానాశ్రయానికి మధ్యాహ్న సమయానికి బెంగళూరుకు చేరుకుంటారు. రాత్రి 8 గంటలకు బెంగళూరు నుండి రోడ్డు మార్గంలో పయనించి మీ బయలుదేరి రాత్రి 10 గంటలకు చిలమత్తూరు మండలం లోని రక్ష అకాడమీ అతిథి గృహమునందు కొంత సమయం విశ్రాంతి తీసుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 11 గంటలకు పుట్టపర్తి లోని సాయి శ్రీనివాస అతిథి గృహమునకు చేరుకుంటారు. ఆరోజు రాత్రి అతిథ గృహమునందు బస చేస్తారు.23వ తేదీ ఉదయం 9 గంటలకు సాయి కుల్వంత్ హాలు నందు శ్రీ భగవాన్ సత్య సాయి బాబా గారి సమాధిని సందర్శించుకుంటారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 99వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఉదయం 11.05 నిమిషాల నుండి నుండి ఉదయం 11.20 నిమిషాల వరకు శ్రీ సాయి శ్రీనివాస అతిథి గృహమునందు కొంత సమయం విశ్రాంతి తీసుకొని. పుట్టపర్తి నుండి రోడ్డు మార్గం బయలుదేరి మధ్యాహ్నాం 12.20 నిమిషాలకు రక్షక అకాడమీ అతిథిగృహమునందు కొంత సమయం విశ్రాంతి తీసుకొని,12.35 నిమిషాలకు రోడ్డు మార్గం ద్వారా బెంగళూరు బయలు దేరుతారని పై ప్రకటనలో తెలిపారు .

# ఇతర జిల్లాలకు వెళ్లిన ఎంపీ ఈవోలను తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలి

**పుట్టపర్తి నవంబర్ 21 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా నుంచి వ్యవసాయ శాఖలో ఓడి బేసిస్ మీద చిత్తూరు ,తిరుపతి జిల్లాలకు వెళ్లి కొంతకాలము విధులు నిర్వహించి, వివిధ కారణాలవల్ల విధులకు హాజరు కాలేకపోయిన ఎంపీఈవోస్ (మల్టీపర్పస్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్) మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ వి సుబ్బారావు కు గురువారం వినతి పత్రం అందజేశారు.ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 206 మంది ఎంపీఈవోల ను ఓడి బేసిస్ మీద చిత్తూరు, తిరుపతి జిల్లాలకు కేటాయించడం జరిగింది. అందులో ప్రస్తుతం 103 మంది ఎంపీఈవోలు మాత్రమే చిత్తూరు, తిరుపతి జిల్లాలలో పని చేస్తున్నారు. మిగిలిన ఎంపీఈ ఓలు లలో అధికముగా మహిళలు (చిన్న పిల్లల తల్లులు గర్భిణులు) దివ్యాంగులు కలరు. 6,7 నెలలు పని చేసి, కుటుంబ పరిస్థితుల దృష్ట్యా,ఆర్థికసమస్యలవల్ల,ఆరోగ్య సమస్యల వల్ల చిత్తూరు, తిరుపతి జిల్లాలలో విధులు నిర్వహించలేక విధులకు గైరహాజరయ్యారు. వారి కుటుం బాల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు,మహిళలు ప్రసూతి సెలవుల తరువాత మాకు కేటాయించిన విధులు నిర్వహించడము కోసము చిత్తూరు, తిరుపతి జిల్లాలకు మెల్లగా,అక్కడిఅధికారులుమిమ్మల్ని విధులకు హాజరు కాలేదని ఉన్నతాధికారులకు నివేధికలు సమర్పించినారని తెలియజేసినారని, ఉమ్మడి చిత్తూరు, తిరుపతిజిల్లాలకుకేటాయించిన ఎంపీఈఓలలో విధులు నిర్వహించని ఎంపీఈఓలను మళ్ళీ సత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న స్థానాలలో మాకు విధులు కేటాయించి,మమ్మలనుఆర్థికముగాఆదుకోవాలనిపిడినికోరారు. సత్యసాయి జిల్లాలో 1000హెక్టార్లపైబడిన గ్రామాలకు కేటాయించాలని విన్నవిస్తూ, కావున మాకు జిల్లాలోని విధులు కేటాయించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ కోసం కృషి చేసిన వైఎస్‌జగన్

### ఆసియన్ మేయర్స్ ఫోరం సదస్సులో అనంత మేయర్ వసీం



**అనంతపురం నవంబర్ 21 మనం న్యూస్ ప్రతినిధి :** ఆరోగ్యాంధ్రప్రదేశ్ కోసం గత వైసిపి పాలనలో అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్. జగన్ ఎంతో కృషి చేశారని అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం అన్నారు.ఇరాన్ లోని ఖోర్రామాబాద్ మున్సిపాలిటీ సహకారంతో ఆసియన్ మేయర్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో మేయర్ వసీం పాల్గొని ప్రసంగించారు.ఇరాన్ లోని ఖోర్రామాబాద్ లో పదవ జనరల్ ఇంటర్నేషనల్ పట్టణ ఆరోగ్యము, ఎన్విరాన్మెంట్ సదస్సు గురువారం ప్రారం భం అయింది. ఈ సదస్సులో మలేషియా, శ్రీలంక, టర్కీ, రష్యా, ఫిలిప్పీన్స్ తదితర దేశాలకు సంబంధించిన పలువురు మేయర్లు, ప్రతినిధులు, రాయ బారులు, హై కమిషనర్లు, అంబాసిడర్లు పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న అనంతపురం మేయర్ కు మాట్లాడే అవకాశం దక్కింది. అంతర్జాతీయ సదస్సులో మేయర్ వసీం మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలను అంతర్జాతీయ సదస్సులో వివరించారు. ఆరోగ్యశ్రీ కింద 3257 ప్రొసీజర్స్ తీసుకు వచ్చార న్నారు. బాధితులు రికవరీ అయ్యేంతవరకు ఆసరా భరోసా కల్పించారన్నారు. ఇంటి వద్దకే వెళ్లి ఫ్యామిలీ డాక్టరు చికిత్స అందించే విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లకు భవనాలను నిర్మించడం జరిగిందన్నారు.అక్కడ కూడా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించే విధంగా పరికరాలు ఏర్పాటు చేయడంతో పాటు వైద్యులను నియమించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. పేదలందరికీ మంచి ఆరోగ్యం అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా వై.ఎస్. జగన్ తీర్చిదిద్దారన్నారు. 104, 108 సేవల ద్వారా బాధితుల చెంతకే ఆరోగ్యం అందించే అవకాశం లభించిం దన్నారు.కరోనా సమయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం జరిగిందన్నారు.17 మెడికల్ కాలేజ్ లు మంజూరు చేయడంతో పాటు భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయ న్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత ప్రభుత్వం కూడా వైద్యం కోసం ప్రత్యేక చొరవ చూపాలని తాను కోరుకుంటున్నానని మేయర్ వసీం సదస్సులో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లో వైద్యం కోసం గత ప్రభుత్వం చేపట్టిన చర్యలను పిపిటి ద్వారా మేయర్ సదస్సులో వివరించారు.



## అక్రమ కేసులపై ఎవరూ భయపడొద్దు : ప్రజల పక్షాన మనమంతా గొంతుకవుదాం

- అందరూ కలిసికట్టుగా న్యాయపరంగా ముందుకెళ్దాం - మీకు, మీ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- సోషల్ మీడియా యాక్టివిస్టులతో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత - వైసీపీ లీగల్ సెల్, టాస్క్ ఫోర్స్, సోషల్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం
- ప్రభుత్వ హామీలు, వైఫల్యాలను ఎండగడదామని పిలుపు - నియోజకవర్గాల వారీగా న్యాయవాదుల ఏర్పాటు



**అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 21 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు, అక్రమ కేసులు పెట్టినా బలంగా నిలబడదాం.. ప్రజల పక్షాన నిలుస్తూ వారి గొంతుకవుదాం" అంటూ అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వైసీపీ జిల్లా కార్యాయలంలో గురువారం సాయంత్రం పార్టీ లీగల్ సెల్, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సోషల్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతుంటే ఓర్వలేక అక్రమ అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా యాక్టివిస్టులు అధైర్యపడొద్దని సూచించారు. మీకు, మీ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా జిల్లా అధ్యక్షుడిగా తాను తోడుగా ఉంటానని తెలిపారు. త్వరలోనే జిల్లా స్థాయిలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మనం పోరాటం చేస్తోంది పదవుల కోసం కాదని, రాష్ట్ర ప్రజలకు మంచి జరగడం కోసమని స్పష్టం చేశారు. వైసీపీ అవిర్భావం నుంచి సోషల్ మీడియా ఎంతో కీలకంగా వ్యవహరించిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలోనూ ప్రజాపక్షంగా నిలుద్దామన్నారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత వైఎస్ జగన్‌ను ఒంటరి చేసి అణగదొక్కాలని చూశారని, ఆ తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం ఐదు నెలలుగా ఏమీ చేయకపోయినా చంద్రబాబు మాత్రం బిల్డర్ ఇస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిక్షణం ఎత్తిచూపుదామని పిలుపునిచ్చారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని, వాటిని కూడా మరోసారి ప్రజలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. వాగ్దానాలను అమలు చేయడంలో విఫలం అయ్యారన్నారు. ప్రభుత్వ హామీలు, వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా వాస్తవాలతో ప్రజలకు వివరిద్దామని పిలుపునిచ్చారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉన్నా లీగల్ సెల్ ప్రతినిధులు అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిస్తారని చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఉమాపతి మాట్లాడుతూ సోషల్ మీడియా యాక్టివిస్టులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం లోనూ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ప్రత్యేకంగా న్యాయబృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎవరికి ఏ సమయంలో అవసరం వచ్చినా లీగల్ టీంలను సంప్రదించాలని సూచించారు. అంతకుముందు వైసీపీ టాస్క్‌ఫోర్స్ జిల్లా ప్రతినిధి రమేష్ గౌడ్, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాకే చంద్రశేఖర్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై నమోదు చేస్తున్న అక్రమ కేసులపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఎవరూ అధైర్యపడొద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా ముందుకెళ్దామన్నారు. సమావేశంలో వైసీపీ లీగల్ సెల్ ప్రతినిధులు రాజశేఖర్ యాదవ్, వెంకటరాముడు, శ్రీనివాసరెడ్డి, గోపాల్ కృష్ణ, తిమ్మారెడ్డి, ప్రభుకుమార్, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, నాగన్న, అన్ని నియోజకవర్గాల వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా.. దర్గా ఉరుసు

- పోటెత్తిన భక్తులు - అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ బందోబస్తు



**బొమ్మనహల్ నవంబర్ 21 మనం న్యూస్ :** ఎంతో ప్రసిద్ధిగాంచిన మండలంలోని దర్గా హొనూరు గ్రామంలో ఉరుస ఉత్సవాలలో భాగంగా దర్గా మతవల్లి సయ్యద్ షా రహంతుల్లా బాద్ షా హుసేని, చిష్టి ఆధ్వర్యంలో ఉరుస ఉత్సవాలు వివరాలు ఇలా ఈనెల 18వ తేదీ గంధం, 19వ తేదీ మొదటి దీపారాధన, 20వ తేదీ రెండవ దీపారాధన, 21వ తేదీ గురువారం ఉరుసు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కర్ణాటక, ఆంధ్ర,ఇతర రాష్ట్రాల ప్రాంతాల నుంచి కులమతాలకు అతీతంగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శిం చుకుంటారు. ఈ నేపథ్యంలో స్వామివారికి మొ క్కుబడులుగా గురువారం ఉదయం నుండి వారి వారి మొక్కుబడుల అనుసరించి చక్కెర చదివింపులు చేయించి మొక్కుబడులు తీర్చుకు న్నారు. గురువారం అర్ధరాత్రి నుండి శుక్రవారం వేకువ జమున గుర్రాన్ని వన్నల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేపీ వన్నూరప్ప ఇంటి వద్ద నుండి ఊరేగింపుగా దర్గాకు తీసుకుని వచ్చి సవారి నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. జరిగే ఈ ఉత్సవాలకు గురువారం ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున పలు రకాల వాహనాల ద్వారా దర్గాకు చేరు కున్నారు. ట్రాఫిక్ కుఎటువంటిఅంతరాయంకలగకుండా, అవాంఛ నీయ సంఘటనలు గొడవలకు తావు లేకుండా బొమ్మనల్ ఎస్సై ఆధ్వర్యంలో తన సిబ్బందితో పాటు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసారు.

## కుస్తీ పోటీలలో చింతమానుపల్లి విద్యార్థికి బంగారు పతకం...

- జాతీయస్థాయిలో న్యూఢిల్లీలో డిసెంబర్లో జరిగే కుస్తీ పోటీలకు రోహిత్ కుమార్ ఎంపిక



**గోరంట్ల నవంబర్ 21 మనంన్యూస్ :** కుస్తీ పోటీలలో మండలానికి చెందిన విద్యార్థి బంగారు పథకం సాధించి జాతీయ స్థాయికి ఎన్నికైనట్లు పెన్నహొబిలం లోయం జే పి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.పూర్తి వివరాల్లోకి వెళితే.... గోరంట్ల మండలం కొండాపురం పంచాయతీ చింతమాను పల్లి గ్రామానికి చెందిన వి అరుణ ప్రకాష్ దంపతులకుమారుడు అరుణ్ కుమార్ పెన్నహొబిలం లోయం జే పి పాఠశాలలో 10వతరగతి చదువుతున్నాడు.గత మూడు సంవత్సరాలుగా కుస్తీ పోటీలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తూ...ఇటీవల చిత్తూరు జిల్లా యాదమరిలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీపోటీలలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపిక య్యారు. వరుసగా గత మూడు సంవత్సరాల నుంచి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు డిసెంబర్ మొదటి వారం లో న్యూఢిల్లీలో జరిగే ఇంటర్నేషనల్ స్టేడియం క్షేత్ర శాలి లో జాతీయస్థాయి రెజ్లింగ్ కుస్తీ పోటీల్లో చింతమాను పల్లి క్రీడాకారుడైనటువంటి వి రోహిత్ కుమార్ పాల్గొనబోతున్నట్లు పెన్నహొబిలంలోయం జేపి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహులు వలి తెలిపారు.ఇంతవరకు కుస్తీలో చింతమాన వారిపల్లెలో గాని గోరంట్ల మండలంలో గాని ఆడినటువంటి క్రీడాకారులు జాతీయ స్థాయిలో క్రీడాకారులు లేరు అందుకు గ్రామస్తులందరూ రోహిత్ కుమార్ ను అభినందించారు తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మండలానికి పేరు ప్రఖ్యాతలు తెస్తానని రోహిత్ కుమార్ చెప్పడం జరిగింది నేను ఈ స్థాయికి రావడానికి కారణం అయినటువంటి మా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె జోనాథన్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు డి నరసింహులు శర్మ,, వలి తెలిపారు. ఇంతవరకు గోరంట్లలో కానీ మండల పరిధిలో ఏ గ్రామంలో కూడా కుస్తీ పోటీలలో జాతీయస్థాయిలో ఆడిన క్రీడాకారులు లేరని, జాతీయస్థాయిలో కుస్తీ పోటీలలో పాల్గొంటున్న రోహిత్ కుమార్ ని మండల క్రీడాకారులు మండల ప్రజలు గ్రామ ప్రజలు కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్నారు. రోహిత్ కుమార్ మాట్లాడుతూ కుస్తీ పోటీలలో నన్ను ఇంతటివాన్ని చేసినందుకు మా పాఠశాల ఉపాధ్యాయులకు ప్రథమంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నేను జాతీయస్థాయిలో కుస్తీ పోటీల్లో పాల్గొనటానికి ముఖ్య కారకులైన ప్రధానోపాధ్యాయులు కె .జోనాథన్ వ్యాయామ ఉపాధ్యాయులు డి నరసింహులు శర్మ వలిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు మా గోరంట్ల మండల ప్రజలు నన్ను ఇంతగా అభినందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని రోహిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## రాప్తాడు చెరువులో చేపలు విడుదల



**రాప్తాడు, నవంబర్ 21, మనంన్యూస్ :** రాప్తాడు చెరువులో చేపలు పెంపకానికి రాప్తాడు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రెండు లక్షల చేప పిల్లలను సేకరించి చెరువులోని నీటిలో విడుదల చేశారు. మత్స్య సహకార సంఘం ప్రెసిడెంట్ జూటూరు రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పెదమాదయ్య మాట్లా డుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత హంద్రీనీవా కాలవలోంచి రాప్తాడు నియోజ కవర్గ చెరువులకు నీరు సరఫరా చేయించారన్నారు. చెరువుల్లో సమృద్ధిగా నీరు ఉండడంతో చేపలు పెంచాలని నిర్ణయించామన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో రెండు లక్షల చేప పిల్లలను రాప్తాడు చెరువులో విడుదల చేసామన్నారు. కార్యక్రమంలో నాగభూషణం, నాగభూషణ, గాండ్లపర్తి రామ్మోహన్, మొరెప్ప, అయ్యవారిపల్లి మురళి, వెంకట్రాముడు, ఉప్పరపల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.

